

మాదే విజయం

● గెలుపుపై కూటమి అభ్యర్థుల ధీమా ● మెజార్టీపైనే అంచనాలు

పార్వతీపురం, మే14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలింగ్ సరళిని చూసి.. ఎన్నికల్లో తమదే విజయమని కూటమి అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం.. ఓపిగ్గా క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకోవడం.. కొన్నిచోట్ల రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరగడం.. యువత, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో ఓటింగ్ పాల్గొనడం.. వలస కూలీలు కూడా పెద్దఎత్తున జిల్లాకు చేరుకుని ఓటు వేయడం తదితర పరిణామాలతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. జిల్లాలో పోలింగ్ తీరు చూస్తే.. ప్రజలు స్పష్టమైన మార్పు కోరుతున్నట్లు అర్థమైందని, వైసీపీ ప్రభుత్వ వ్యతిరేకతకు ఇది నిదర్శమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులు చెబుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి ఎంతో అవసరమని యువత భావించారని, అందుకే స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు వేశారని వారు తెలిపారు. ఫలితాలు తమకు ఏకపక్షంగా ఉండబోతున్నాయని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు చాలామంది అభ్యర్థుల మెజార్టీపై అంచనాలు వేస్తున్నారు. 'ఉదయం 7 గంటల నుంచే జిల్లాలో అనేక పోలింగ్ కేంద్రాల్లో వందల సంఖ్యలో ఓటర్లు వచ్చి బారులు తీరారు. గతంలో ఈ దృశ్యం చాలా అరుదుగా కనిపించేది. వైసీపీ సర్కారుపై ప్రజల్లో ఉన్న కసిని ఇది ప్రతిబింబించింది. ఎండను, రద్దీని లెక్కచేయకుండా మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజలు వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల్లో చదువుకున్నవారు , ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారు , ఉపాధి పనుల నిమిత్తం వెళ్లిన వారు సైతం ఓటింగ్‌కు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేకించి యువత ప్రతి పోలింగ్ కేంద్రంలో పెద్ద ఎత్తున కనిపించారు. ఎలాగైనా ఓటు వేయాలని పట్టుదలతో వచ్చారు. ఇవన్నీ ప్రభుత్వ వ్యతిరేకతకు అద్దం పట్టాయి' అని వారు తెలియజేస్తున్నారు. ఏదేమైనా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు.

అత్యధిక మెజార్టీతో గెలుస్తా...



పార్వతీపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తా. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓట్ల వర్షం కురిపించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా.

- బోనెల విజయచంద్ర,
టీడీపీ కూటమి అభ్యర్థి, పార్వతీపురం

ప్రజలు దీవించారు..



కురుపాం నియోజకవర్గ ప్రజలు ఓట్లుతో దీవించారు. ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తా. జూన్ 4న కురుపాం వాసులు నాకు అత్యధిక మెజార్టీని అందించనున్నారు.

- తోయక జగదీశ్వరి,
టీడీపీ అభ్యర్థి, కురుపాం

కసితో ఓటెత్తారు..



వైసీపీ ప్రభుత్వంపై ఉన్న కసితో ప్రజలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించి మరీ ఓటు హక్కు వినియోగించుకోవడం శుభపరిణామం. నా విజయం కోసం కూటమి శ్రేణులు కృషి చేశారు. జూన్ 4న మంచి ఫలితాలతో మెజార్టీ విజయం సాధిస్తాను. సాలూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా.

- గుమ్మిడి సంధ్యారాణి, టీడీపీ అభ్యర్థి, సాలూరు

జనసేన ఎండా ఎగురవేస్తాం..



జిల్లాలో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో పాలకొండ నుంచి జనసేన తరఫున నిలబడ్డా. నా విజయం కోసం కూటమి శ్రేణులు ఎంతో శ్రమించారు. వైసీపీ దాడులు, కుట్రలను తిప్పికొట్టారు. ప్రజలు, యువత పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుస్తా. పాలకొండలో జనసేన ఎండా ఎగురవేస్తాం.

- నిమ్మక జయకృష్ణ, జనసేన పార్టీ అభ్యర్థి, పాలకొండ

జిల్లాలో 77.10 శాతం పోలింగ్

పార్వతీపురం, మే14 (ఆంధ్రజ్యోతి)/ సాలూరు/ కురుపాం/ పాలకొండ: జిల్లా ప్రజలు ఓటెత్తారు. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో ఈ సారి ఓటింగ్ శాతం పెరిగింది. సుమారు 77.10 శాతం మేర పోలింగ్ నమోదైంది. మొత్తంగా ' మన్యం' వాసులు ఓటుకు జై కొట్టారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో 1,82,333 మంది ఓటర్లు ఉండగా, 1,37,154 ఓట్లు పోలయ్యాయి. ఇందులో నోటాకు 3,521 ఓట్లు పడ్డాయి. 8 ఓట్లు రిజక్ట్ అయ్యాయి. నాడు 75 శాతం పోలింగ్ నమోదైంది. అయితే గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి 11,348 ఓట్లు పెరిగాయి. ఓటింగ్ శాతం కూడా పెరిగింది. ఈ ఎన్నికల్లో నియోజకవర్గాల వారీగా చూసుకుంటే.. పార్వతీపురంలో 78.23 శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం 1,89,817 ఓట్లు ఉండగా.. ఇందులో 1,48,502 ఓట్లు పోలయ్యాయి. మహిళలు 75,908 మంది, పురుషులు 72,592 మంది ఇతరులు ఇద్దరు.. తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఓటు వేసిన వారిలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు.


● సాలూరు నియోజకవర్గంలో 76.45 శాతంగా పోలింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 2,04,489 మంది కాగా 1,56,331 ఓట్లు పోలయ్యాయి. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ రాత్రి ఏడు గంటల వరకు సాగింది.

● కురుపాంలో 78.54 శాతం మేర ఓటింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో 1,94,114 మంది ఓటర్లు ఉండగా.. 1,52,450 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో పోల్చుకుంటే సుమారు 13,727 ఓట్లు అధికంగా పోలయ్యాయి. ఇక్కడ అనేక పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగిసింది. రెండు చోట్ల మాత్రం రాత్రి ఏడు గంటల వరకు ఓటింగ్ జరిగింది.

● పాలకొండలో 75.26 శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ 1,95,020 ఓట్లకు గాను 1,46,781 ఓట్లు పోలయ్యాయి. చాలాచోట్ల రాత్రి 8:30 గంటల వరకు పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారిందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు.

● జిల్లాలో పరిధిలో మహిళలు 3,9,240 మంది, పురుషులు 2,94,777 మంది, ఇతరులు 42 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అరకులో 1,74,588 ఓట్లు, పాడేరులో 1,58,747, రంపచోడవరంలో 2,08,025 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా ఏడు నియోజకవర్గాల్లో 11,45,426 ఓట్లు పోలయ్యాయి. 73.68 శాతం మేర పోలింగ్ నమోదైంది. అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళలు 5,04,605, పురుషులు 4,84,442 మంది, ఇతరులు 48 మంది ఓటు హక్కును



స్ట్రాంగ్ రూములకు ప్రత్యేక భద్రత

● పర్యవేక్షణకు సిబ్బంది నియామకం ● రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గదులకు సీళ్లు



గరుగుబిల్లి, మే 14 : జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చారు. మంగళవారం ఉల్లిభద్ర సమీపంలోని ఉద్యాన కళాశాలలో అత్యంత భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఆ గదులకు సీళ్లు వేశారు. అనంతరం కలెక్టర్, నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ... సోమవారం జరిగిన పోలింగ్ అనంతరం సాలూరు, పాలకొండ, కురుపాం, పార్వతీపురం నియోజకవర్గాలకు చెందిన 1031 పోలింగ్ కేంద్రాల ఈవీఎంలను ప్రత్యేక భద్రత నడుమ స్ట్రాంగ్ రూముల్లో ఉంచామన్నారు. పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసి ఈవీఎంలను భద్రపర్చామని తెలిపారు. వాటిని భద్రపర్చిన గదులకు మూడంచెల భద్రతతో పాటు బందోబస్తును ఏర్పాటు చేశామని వెల్లడించారు. మొదటి స్థాయిలో స్థానిక పోలీసులు, రెండో స్థాయిలో రాష్ట్ర సాయుధ బలగాలు, మూడో స్థాయిలో కేంద్ర స్థాయి బలగాలు ఉంటారన్నారు. 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, 24 గంటలూ ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు నిబంధనల మేరకు స్ట్రాంగ్ రూములను పరిశీలించుకోవచ్చని తెలిపారు. వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందిస్తామన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ మెహర్ద మాట్లాడుతూ.. జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, ఓటింగ్ సరళిని తెలుసుకున్నామని తెలిపారు. జూన్-4న జరగనున్న లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ శోభిక, పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పీవోలు విష్ణుచరణ్, శుభం బన్సాల్, పార్వతీపురం, పాలకొండ ఆర్డీవోలు కె.హేమలత, వీవీ రమణ, ఇన్‌చార్జి డీఆర్వో జి.కేశవనాయుడు, ఎస్‌డీసీఆర్ వి.సూర్యనారాయణ, ఏఎస్పీలు దిలీప్‌కిరణ్, సునీల్‌షరాన్ పాల్గొన్నారు.


స్ట్రాంగ్ రూములకు సీలు వేయిస్తున్న దృశ్యం

'మన్యం'లో తొలిసారిగా లెక్కింపు

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ఈవీఎంలు స్ట్రాంగ్ రూములకు చేరాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. అయితే గతంలో ఎన్నడూ ఈ ప్రాంతంలో లెక్కింపు ప్రక్రియ నిర్వహించలేదు. కౌంటింగ్‌ను విజయనగరంలో నిర్వహించే వారు. ఈ సారి జిల్లాలోనే ఈ ప్రక్రియ చేపడుతుండడంతో అధికారులు ఉల్లిభద్ర ఉద్యాన కళాశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇదేం సర్వే?


లివిరిలో రీ సర్వే నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

● సక్రమంగా సాగని భూముల రీ సర్వే
● తప్పుల తడకలతో రెవెన్యూ రికార్డులు
● భూ విస్తీర్ణం హెచ్చు, తగ్గులుగా చూపుతున్న వైనం
● వన్‌బీలు రాక.. బ్యాంకుల్లో రుణాల రెన్యూవల్‌కు ఇబ్బందులు
● పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోలు
● వైసీపీ సర్కారుపై జిల్లావాసుల ఆగ్రహం

(భామిని)

భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే చేపడుతున్నట్లు వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. రెవెన్యూ రికార్డుల్లో పారదర్శకంగా భూముల వివరాలు నమోదు చేస్తామని ప్రకటించింది. దీర్ఘకాలింగా క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న భూ సరిహద్దు వివాదాలు, గొడవలకు పరిష్కారం చూపుతామని వెల్లడించింది. డ్రోన్ సాయంతో రీసర్వే చేసి.. భూముల సరిహద్దులు నిర్ధారించి రైతులకు చెందిన భూములను గుర్తిస్తామని ఆశ చూపింది. దీంతో అన్నదాతలు ఎంతో సంబరపడ్డారు. అయితే వారి ఆనందం ఎందో కాలం నిలువ లేదు. రీ సర్వే సక్రమంగా సాగకపోవడం, తప్పుల తడకలతో రెవెన్యూ రికార్డులు ఉండడం, కొన్నిచోట్ల వాస్తవ భూ విస్తీర్ణం కంటే హెచ్చు తగ్గులుగా చూపడం, ఇతర రైతుల పేర్లు కలపడం, పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటోలు ఉండడం చూసి జిల్లావాసులు ఆందోళన చెందుతున్నారు. వైసీపీ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి రెవెన్యూ రికార్డులతో భూ వివాదాలు మరింత ముదిరే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. మొత్తంగా పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను సాగుచేసే అన్నదాతలకు రీసర్వే ఆందోళనకు గురిచేస్తోంది.



పాస్‌పుస్తకంపై జగన్ ఫొటో

ఇదీ పరిస్థితి..

● వాస్తవంగా సర్వే నెంబర్ మేరకు రీ సర్వే చేసి రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి విస్తీర్ణం నమోదు చేయాలి. అయితే చాలాచోట్ల అలా నమోదు చేయలేదు. కొందరు అధికారుల వైఖరితో తప్పుల తడకలగా రెవెన్యూ రికార్డులు మారాయి. గతంలో రెవెన్యూ రికార్డులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. రీ సర్వే పూర్తయిన తర్వాత పొరపాటున కొందరు భూ విస్తీర్ణాన్ని ఎక్కువగా, మరికొందరివి తక్కువగా నమోదు చేశారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఫిర్యాదు చేసినా రికార్డుల్లో మార్చేందుకు ఆప్షన్ లేదంటూ అధికారులు చెబుతున్నారని వారు వాపోతున్నారు.

● భామిని మండలంలో వడ్డంగి, బొమ్మిక, బత్తిలి, పక్కుడిభద్ర రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ సర్వే పూర్తయ్యింది. కొద్ది నెలల కిందట జగన్ ఫొటో పాస్‌పుస్తకం ఇవ్వడంతో ఒక్కసారిగా రైతులు ఉలిక్కపడ్డారు. తమ తాతదండ్రుల నుంచి సాగు చేస్తున్న భూములకు సంబంధించి హక్కుపత్రాలు, పాస్‌పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో అందజేయాలి తప్ప పార్టీపరంగా అందిస్తుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా పాస్‌పుస్తకాల్లో భూ విస్తీర్ణం హెచ్చు, తగ్గులుగా చూపిస్తుండ డంతో బ్యాంకుల్లో రుణాల రెన్యూవల్‌కు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు.

● రైతులకు జారీ చేసిన పుస్తకాల్లో సైతం భూ విస్తీర్ణం తక్కువగా నమోదైనట్లు ఉండడంతో ఆయా గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెందారు. సచివాలయాలకు పరుగులు తీశారు. అయితే దానిని మార్చడం అవ్వదని అధికారులు చెప్పడంతో వారు కలవరపడుతున్నారు.

● వడ్డంగి గ్రామానికి చెందిన బోదెపు మోహన్‌రావుకు 6-10 సర్వే నెంబర్‌లో 70 సెంట్ల భూమి ఉండగా.. రీ సర్వే అనంతరం ఆ సర్వే నెంబర్‌లో ఆ విస్తీర్ణం భూమి లేకుండా చేశారు. దీనిపై అధికారులను సంప్రదించగా.. తామేమీ చేయలేమని వారు చెబుతుండడంతో ఆ రైతు లబోదిబోమంటున్నాడు. ఇలా మండలంలో అనేక గ్రామాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రెవెన్యూ రికార్డుల ఆధారంగా సాగు చేసిన వాస్తవ భూ విస్తీర్ణంతో రికార్డులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

● వడ్డంగిలో జారీ చేసిన పాస్ పుస్తకాల్లో తప్పుల తడకలను గుర్తించిన రైతులంతా కలిసి వాటిని రెవెన్యూ అధికారులకు అందించారు. దీనిపై వారు ఏం చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

● ఇకపోతే మండలంలో అనేకచోట్ల కుప్పలు తెప్పలుగా సర్వే రాళ్లు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల పాతగా, మరికొన్ని చోట్ల పొలాల్లోనే పాతిపెట్టకుండా విడిచిపెట్టారు.

భూముల వివరాలు గల్లంతు

శాశ్వత భూ హక్కు.. భూ రక్షణ పథకం కింద వైసీపీ సర్కారు చేపట్టిన భూముల రీ సర్వే కారణంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కారం కాకపోగా.. కొత్త వివాదాలు తలెత్తే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి ఆదేశాలు ఇచ్చిందో గానీ.. రైతులకు చెందిన భూముల్లో ఇంకా లోపాలను సరిదిద్దలేదు. సాగుచేస్తున్న భూమి కంటే తక్కువగా, మరికొన్ని చోట్ల ఎక్కువగా రికార్డుల్లో నమోదు చేయడంపై అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వారు సాగుచేస్తున్న భూమి విస్తీర్ణం సర్వే నెంబర్‌లో ఒకలా, రెవెన్యూ రికార్డుల్లో మరోలా ఉండడంతో కలవరపడుతున్నారు. కొన్ని సర్వే నెంబర్లకు సంబంధించిన భూముల వివరాలు రికార్డుల్లో గల్లంతవడంపై తలలు పట్టుకుంటున్నారు.

జగన్ ఫోటో ఎందుకో?

పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న భూములపై జగన్ ఫొటో ఎందుకో అర్థం కావడం లేదు. భూముల రీ సర్వే సక్రమంగా జరగలేదు. తప్పులు తడకలతో రికార్డుల్లో నమోదు చేశారు. వన్-బీలో నా భూమి విస్తీర్ణం 3.90 సెంట్లు ఉంటే ప్రస్తుతం 3.10 సెంట్లు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో చూపిస్తున్నారు. మిగిలిన విస్తీర్ణం సంగతి ఎవరూ చెప్పలేకపోతున్నారు.

- బోదెపు శేషగిరి, రైతు, వడ్డంగి

ఫిర్యాదు చేసినా..

గురండిలో నా భార్య సరస్వతి పేరుతో ఉన్న భూమిని గల్లంతు చేశారు. 92-2 సర్వే నెంబర్‌లో నా భూమి విస్తీర్ణం 50 సెంట్లు ఉండగా, రీ సర్వే చేపట్టిన తర్వాత అదే నెంబర్‌లో 90 సెంట్లు చూపించి.. మరో ఇద్దరు రైతులు పేర్లు కలిపేశారు. దీనిపై అధికారులు, జేసీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

- మాసపు మిన్నారావు, గురండి,
భామిని మండలం

రీ సర్వే కొనసాగుతోంది..

భామిని మండలంలో 22 రెవెన్యూ గ్రామాలకు గాను 10 ప్రాంతాల్లో రీ సర్వే కొనసాగుతోంది. వడ్డంగి, బొమ్మిక, బత్తిలి, పక్కుడిభద్ర గ్రామాల్లో రైతులకు పాస్ బుక్‌లు మంజూరయ్యాయి. ఆ పుస్తకాల్లో ఎల్‌పీ నెంబర్లు, విస్తీర్ణం తప్పులుండడంతో వాటిని రైతులకు అందించడం లేదు. రీ సర్వేలో సరిచేసి పాస్ పుస్తకాలు అందిస్తాం. దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేశాం.

- మండల సర్వేయర్, భామిని

బండరాయి పడి ఉపాధి కూలి మృతి


ఆదెమ్మ (ఫైల్)


సీతంపేట: బిల్లగూడలో బండరాయి పడి ఓ ఉపాధి కూలి మృతిచెందింది. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆ గ్రామ సమీపంలోని కొండ కింద భాగంలో స్థలాన్ని వేతనదారులు కొద్దిరోజులుగా చదును చేస్తున్నారు. అయితే రోజూలానే మంగళవారం ఉదయం 7.30 గంటలకు సవర ఆదెమ్మ (53) ఆ పనులకు వెళ్లింది. తోటి వేతనదారులతో కలిసి పనుల్లో నిమగ్నమైంది. కాగా రెండు రోజులుగా వర్షం పడడంతో కొండపై నుంచి పెద్ద బండరాయి దొర్లుకుంటూ వచ్చి ఆదెమ్మపై పడింది. తలపై గాయాలయ్యాయి. ఆ పక్కనే ఉన్న సవర గంగమ్మకు కూడా గాయాలయ్యాయి. వెంటనే ఇద్దర్నీ పాలకొండ ఏరియా ఆసుపత్రికి తీసు కెళ్లారు. అయితే ఆదెమ్మ పరిస్థితి మెరుగవక పోవడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తర లించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలు ఆదెమ్మకు భర్త, కుమార్తె ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీతంపేట పోలీసులు తెలిపారు.

టెన్త్, ఇంటర్ తరవాత
What Next



సైన్స్ విద్యార్థుల కోసం

అన్ని బోర్డులకు సంబంధించిన టెన్త్, ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయి. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కెరీర్‌ను తీర్చిదిద్దుకునేందుకు సమయం ఇదే. నిజానికి ఇప్పుడు ఎన్నో కెరీర్లు ఉన్నాయి. సైన్స్, కామర్స్, ఆర్ట్స్ అలాగే మెడిసిన్, ఇంజనీరింగ్.... ఇలా ఎటువైపు మొగ్గుచూపినా అందమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. ఉదాహరణకు ఇంగ్లీష్ చదివితే ఏమి వస్తుందన్న ప్రశ్నకు లెక్చరర్, ట్రాన్స్‌లేటర్ కావచ్చున్నది ఒకప్పటి సమాధానం. కార్పొరేట్ ట్రైనర్ మొదలుకుని కంటెంట్ రైటింగ్ ఉనికిలోకి వచ్చిన తరవాత ఇంగ్లీష్ స్వరూప స్వభావమే మారింది. చివరాఖరుకు సినిమాలకు అడుగున ఆంగ్లంలోకి డైలాగ్స్‌ను అనువదించడం కూడా ఒక వృత్తిగా నేడు మారింది. ఏ సబ్జెక్టు తీసుకున్నా వృత్తిలో ఇమిడిపోగలిగే, నిలదొక్కుకోగలిగే విధమైన కెరీర్లు కుప్పలు తెప్పలుగా నేడు ఉన్నాయి. అలాగే కొన్ని వృత్తుల్లో చేరిన మొదటి నెలలోనే అధిక ఆదాయం ఉండదు. ఉదాహరణకు డాక్టర్ కాగానే, లాయర్ అవ్వగానే లక్షలు రావు. అనుభవం మాత్రమే అధిక ఆర్జనకు, ఆ వృత్తిలో నిలదొక్కుకునేందుకు వీలు కల్పిస్తాయి. ఏయే విభాగాల వారికి ఎలాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయో అవగాహన ఏర్పడితే చాలు. ఈ రోజుల్లో వివరాలు తెలుసుకోవడం సులువు. అదనపు సమాచారం కోసం ఇంటర్నెట్‌లో వెతుక్కోవచ్చు. కోర్సుల ఎంపిక అనేది మున్ముందు జీవితాన్ని నిర్ణయించేది. అందుకే ఆచి తూచి అడుగు వేయాలి. ఎంపిక చేసిన కొన్ని కాలేజీలను మాత్రమే ఇక్కడ ప్రస్తావించాం.



మెరైన్ ఇంజనీరింగ్

ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల్లో మెరైన్ ఇంజనీరింగ్ కూడా ప్రత్యేకమైనది. సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారు ఈ రంగంలోకి వెళ్లడానికి అర్హులు. ఐఐటీల్లో సీటు రావాలంటే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు తెచ్చుకోవాల్సిందే. ప్రైవేటు రంగం విస్తృతం అవుతున్న ఈ రోజుల్లో దీనికి మంచి భవిష్యత్తు ఉంటుందనడంలో ఎలాంటి అనుమానం లేదు.

ఐఐటీలు కాకుండా మెరైన్ ఇంజనీరింగ్‌ను అందిస్తున్న కాలేజీలు

List of marine engineering colleges

- T.S. Chanakya, karaus, New Mumbai - 400 706
- Haldia Institute of Maritime Studies And Research ICARE Complex, Marine Campus, P.O. Hatiberia, Haldia Dist. Purba Medinipur, 721657, West Bengal. Phone Nos: 03224 267501 / 267502
- RL Institute of Nautical Science, T.V.R Nagar Aruppukottai Road Elliyerpatti, Madurai, Tamil Nadu 6250224. Phone: 0452 391 8614
- Marine Engineering Research Institute, P-19, Taratolla Rd, Kol kata - 700088, Ph:033 2401 4675.
- Marine Engineering & Research Institute, Hay Bunder Road, Mumbai - 400033
- Lal Bahadur Shastri College of Advanced Maritime Studies & Research, Hay Bunder Road, Mumbai, Maharashtra 400033. Ph: 022 2371 9931
- The Calcutta Technical School, 110 SN Banerjee Road, Kolkatta - 700013
- Andhra University College of Engi neer-ing- Visakhapatnam, Andhra pradesh
- White Shark Marine Institute-New Delhi, Delhi
- Gujarat Technological University-Ahmedabad, Gujarat
- Praveenya Institute Of Marine Enginee ring - Vizianagaram, Andhra pradesh

కంప్యూటర్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

కంప్యూటర్ సంబంధిత కోర్సుల్లో చేరాలనుకుంటే డిగ్రీ స్థాయిలో బీసీఏ ఉండేది. అయితే ఇంజనీరింగ్, ఎంసీఏ కోర్సుల్లో సీట్లు పెరిగిన తరవాత బీసీఏకు తెలుగు రాష్ట్రాల్లో ఆదరణ తగ్గింది. అలాగే ఇంటర్‌లో మేథ్స్ చదివి, డిగ్రీ పూర్తిచేసినవారు మాత్రం ఎంసీఏ కోర్సులో చేరవచ్చు. ఏ సబ్జెక్టులతోనైనా డిగ్రీ అర్హతతో పెద్ద సంస్థల్లో కంప్యూటర్ లాంగ్వేజెస్ నేర్చుకుని సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌గా, హార్డ్‌వేర్ ప్రొఫెషనల్స్‌గా స్థిరపడుతున్నారు. ఎంబీఏకు తోడు సాఫ్ట్‌వేర్‌పై మంచి అవగాహన ఉన్నవారు సాఫ్ట్‌వేర్ మార్కెటింగ్ కూడా చేస్తున్నారు. మొత్తం ఇంజనీరింగ్ కోర్సులకున్న అవకాశాలతో సమానంగా ఐటీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. బీఈ/బీటెక్‌లో మొదట సీఎస్ఈ మాత్రమే ఉండేది. కాలక్రమంలో పలు ఆప్షన్స్ అందులోనూ వచ్చాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, ఐఓటీ, క్లౌడ్, బ్లాక్‌చెయిన్... ఇలా పలు విభాగాలు ఆవిర్భవించాయి. ఇవన్నీ కలిసి, వేర్వేరుగా ఒక కోర్సుగా రూపొందాయి.

ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ

మేథ్స్‌తో ఇంటర్ తరవాత ఇంజనీరింగ్‌లో చేరవచ్చు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ సహా పలు ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్నాయి. అవి చేసి ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్ అండ్ టెలీ కమ్యూనికేషన్ ఇంజనీర్, అగ్రికల్చరల్ ఇంజనీర్, మైనింగ్ అండ్ పెట్రోలియం ఇంజనీర్, ప్లాస్టిక్ అండ్ రబ్బర్ టెక్నాలజిస్ట్, సిరామిక్ టెక్నాలజిస్ట్, టెక్స్‌టైల్ టెక్నాలజిస్ట్, ప్యాకేజింగ్ టెక్నాలజిస్ట్, లెదర్ టెక్నాలజిస్ట్‌లు కావచ్చు.

దిక్సూచి
DIKSUCHI

ఏవియేషన్ ఇండస్ట్రీ

మేథమెటిక్స్, ఫిజిక్స్‌తో ఇంటర్ పూర్తి చేసినవారు ఏరోనాటికల్ ఇంజనీరింగ్, సంబంధిత ఉద్యోగాలు చేయవచ్చు. సైన్సేతర రంగాలకు చెందిన విద్యార్థులు కమర్షియల్ ఏవియేషన్‌లోని క్యాబిన్ క్రూ, గ్రౌండ్ డ్యూటీ ఉద్యోగాలు ఎంచుకోవచ్చు. క్యాబిన్ క్రూ విషయంలో కొంత ఎగ్జయిట్‌మెంట్ ఉంటుంది. వివిధ దేశాలు తిరగడం, భిన్నమైన వ్యక్తులను కలుసుకోవడం వీరి ఉద్యోగంలో భాగం.

ఏవియేషన్ కోర్సులను అందిస్తున్న కొన్ని సంస్థలు

- Central training establishment, Hyderabad.
- Global institute, B-1/637, 1st Flr, Janakpuri, Delhi - 110058
- Indian aviation academy, Office 7& 8, Rushabh Complex, Oshiwar Link Road, Andheri West, Mumbai - 400053.
- Aptima air hostess academy, Block-J, Rajouri garden, New Delhi-110027

సివిల్ ఏవియేషన్

భారతదేశంలో పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్ అత్యున్నతమైన సంస్థ. ఇది దేశంలోని ఎయిర్‌పోర్టులకు సంబంధించిన చాలా వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసినవారు కూడా ఈ రంగంలోకి వెళ్లవచ్చు. ఇందులో ప్రధానంగా టెక్నికల్ అండ్ ఇంజనీరింగ్ డివిజన్, కమర్షియల్ డివిజన్ ఉంటాయి. ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, ఫిట్టింగ్ మొదలు ఎగిరే ప్రక్రియ వరకు ఇంజనీరింగ్ విభాగం పనే. కమర్షియల్ విభాగంలో కార్గో, ప్యాసింజర్ విమానాల సేవలు ఉంటాయి. పైలెట్ ట్రెయినింగ్‌ను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. వీటికి ఫీజు లక్షల్లో ఉంటుంది. ఎంట్రెన్స్ టెస్టులు, మెరిట్ ఆధారంగా ఇందులో చేర్చుకుంటారు. కంటిచూపు, ఫిజికల్ ఫిట్‌నెస్ చక్కగా ఉండాలి. కమర్షియల్ ఏవియేషన్, ఎయిర్‌పోర్ట్, టెక్నికల్ అండ్ ఇంజనీరింగ్ డివిజన్, ఎయిర్ క్రాఫ్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, కమర్షియల్ ఆపరేషన్ డివిజన్‌లో ఉద్యోగాలు ఉంటాయి. హోదాను బట్టి వీటిల్లో వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు నెల వేతనాలు లభిస్తాయి.

Colleges, Institutions and Universities

Some of the institutes offering aviation courses are as follows.

- Indian Institute of Aeronautics, Delhi.
- Bharat institute of aeronautics, Patna.
- Institute of aeronautics & Engineering, Bhopal.
- Flytech Aviation, PlotNo:24, Arunodaya Building, Paigah Colony, S.P Road, Secunderabad, Hyderabad-500006, Telangana, INDIA. Tel: (91)-040-66200000
- Avalon aviation academy, aptech house, A/65, MIDC, Andheri (E), Mumbai- 400093.
- There are multiple Aviation centres in Mumbai itself.
- Bombay university or Mumbai university now offers a 3 year B.Sc course in aviation. The course is being conducted by the institute of aviation and aviation safety (IAAS), an educational wing of the Mumbai based federation of Indian pilots. This course also trains students to be pilots and thus also offers commercial pilot's licenses (CPL) if one wishes to become a pilot.

షిప్పింగ్ ఇండస్ట్రీ

కనీసం 60 శాతం మార్కులతో ఫిజిక్స్, మేథమెటిక్స్‌తో ఇంటర్ పూర్తిచేసినవారు షిప్పింగ్, మర్చంట్ నేవీకి సంబంధించిన కోర్సుల్లో చేరవచ్చు. ఎంట్రెన్స్ టెస్టులు, మెరిట్ ఆధారంగా ఇందులో చేర్చుకుంటారు. ఇందులో డిగ్రీ, డిప్లొమా కోర్సులు ఉంటాయి. కంటిచూపు, ఫిజికల్ ఫిట్‌నెస్ చక్కగా ఉండాలి. ప్రధానంగా రెండు రకాల కోర్సులు ఉంటాయి.


- షిప్పింగ్
- మర్చంట్ నేవీ

(మిగిలిన వివరాలు రేపటి పేజీలో)

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/pZH3yY5లో చదవండి.


నవ్య | చిత్రజ్యోతి

వర్క్ పూర్తి చేసుకున్న తలైవా



తమిళ చిత్రరంగ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'వేట్టయాన్' చిత్రం షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ సినిమా తెలుగు టైటిల్ ఏమిటన్నది ఇంకా వెల్లడించలేదు. 'జై భీమ్' సినిమాకు దర్శకత్వం వహించిన టీజే జ్ఞానవేల్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బేనరుపై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా, మంజు వారియర్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తన పాత్రకు సంబంధించిన వర్క్‌ను రజనీకాంత్ పూర్తి చేసుకోవడంతో చిత్ర యూనిట్ ఆయనకు వీడ్కోలు పలికింది. భారీ స్థాయిలో అంచనాలు కలిగిన ఈ సినిమాను అక్టోబర్‌లో విడుదల చేయనున్నట్లు నిర్మాత ప్రకటించారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తుండగా, ఎస్.ఆర్.కతీర్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

భారీ సెట్‌లో నాని పోరాటాలు




ఇంతకుముందెన్నడూ పోషించని పవర్ ప్యాక్డ్ పాత్రలో నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పతాక సన్నివేశాల కోసం ఓ భారీ సెట్ వేశారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ఎస్ జె సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి చెప్పారు.

లవ్ బడ్డీ



'ఊర్వశివో రాక్షసివో' చిత్రం తర్వాత అల్లు శిరీష్ నటిస్తున్న చిత్రం 'బడ్డీ'. యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. శామ్ ఆంటోన్ దర్శకత్వంలో జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని తొలి పాట 'ఆ పిల్ల కనులే..'ను బుధవారం విడుదల చేస్తున్నారు. హిప్ హాప్ తమిళ స్వరపరిచిన పాట ఇది. గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటించిన ఈ చిత్రం విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని నిర్మాత చెప్పారు.



రూ.835 కోట్లతో రామాయణ



ప్రస్తుతం అందరి దృష్టి బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ' మీదే ఉంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ కొనసాగుతోంది. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సినిమాను రూపొందించడానికి దర్శకుడు నితీశ్ తివారి కృషి చేస్తున్నారు. రెండు భాగాలుగా తయారవుతున్న ఈ సినిమా బడ్జెట్ ఎంతో తెలుసా? రూ. 835 కోట్లు. అది కూడా కేవలం తొలి భాగం కోసమే. నిర్మాణపరంగా ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత నమిత్ మల్హోత్రా ఖర్చు పెడుతూ, భారతీయ భాషలన్నింటిలోకి సినిమాను విడుదల చేయాలనే ప్లాన్‌లో ఉన్నారు. సినిమా షూటింగ్ ఒక ఎత్తు అయితే, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఎంతో కీలకం. అందుకే 600 రోజులు కేవలం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం కేటాయించనున్నారు. విమర్శలకు ఎక్కడా తావు లేకుండా, భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా మరోసారి చాటే విధంగా 'రామాయణ' నిర్మాణం జరుగుతోంది. మరి ఈ పినిమా విడుదల ఎప్పుడు? ఆ విషయంలో కూడా క్లారిటీ ఇచ్చారు ట్రేడ్ ఎనలిస్ట్ సుమిత్ కడెల్. ' 2027 అక్టోబర్‌లో 'రామాయణ' చిత్రం తొలి భాగం విడుదలవుతుంది' అంటూ ఎక్స్ ఖాతా ద్వారా ఆయన వెల్లడించారు.

ఆ మాస్క్ కథ ఏమిటి?



'ప్రేమిస్తే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. తమిళ నటుడు భరత్ నటించిన 'మిరల్' సినిమా ఈ నెల 17న విడుదల కానుంది. వాణి భోజన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి ఎం.శక్తివేల్ దర్శకత్వం వహించారు. సీహెచ్ సతీశ్‌కుమార్ నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ అందరినీ భయపెట్టింది. తాజాగా రిలీజ్ డేట్ వెల్లడిస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ట్రైలర్‌లో ఓ వింత మాస్క్ హైలైట్ అయింది. పోస్టర్‌లోనూ ఆ మాస్క్ కనిపించింది. ఆ మాస్క్ కథ ఏమిటన్నది చిత్రం చూస్తే కానీ తెలియదని దర్శకుడు అంటున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎన్.ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సురేశ్ బాలా, సమర్పణ: జగన్మోహిని, ఢిల్లీ బాబు.

రియలిస్టిక్ ఎంటర్టైనర్



పాపులర్ కమెడియన్ గెటప్ శీను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'రాజు యాదవ్'. కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. కె.ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లేపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 17న 'రాజు యాదవ్' విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు కృష్ణమాచారి మాట్లాడుతూ.. "దాదాపు 90 శాతం మంది మనుషుల్లో ఏదో ఒక చిన్న లోపం ఉంటుంది. ఇండియన్ మాజీ క్రికెటర్ లక్ష్మీపతి బాలాజీకి చిన్నప్పుడు ఏదో సర్జరీ జరిగింది. దాని కారణంగా ఆయన ఎప్పుడూ నవ్వుతున్నట్లే కనిపిస్తారు. ఈ స్ఫూర్తితో కథ రాసుకుంటే బాగుంటుంది అనిపించింది. నాకు సహజత్వం అంటే ఇష్టం. అందుకే ఈ సినిమాను ఓ రియలిస్టిక్ ఎంటర్టైనర్‌లా తెరకెక్కించాను. ఈ పాత్రకు జీవం పోసే నటుల కోసం వెతికే క్రమంలో గెటప్ శీను ఈ రోల్‌కు యాప్ట్ అనిపించింది" అని చెప్పారు.

ప్రేమ, కుటుంబ బాంధవ్యాలతో...



నిఖిల్ విజయేంద్రసింహా, తేజు అశ్విని జంటగా నటిస్తున్న చిత్రం 'సంగీత్'. సాద్ ఖాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ మనోహరన్, మాజ్ ఖాన్ నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ చిత్రాన్ని ప్రారంభించారు. నిహారిక కొణిదెల చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందించగా, శౌర్య కెమెరా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు షాట్‌కు ఎస్.ఎస్.కార్తికేయ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు సాద్ ఖాన్ మాట్లాడుతూ "ప్రేమ, కుటుంబ బాంధవ్యాలతో సాగే కథ ఇది. ఓ పెళ్లి వేడుకలో జరిగే సంఘటనలను వినోదభరితంగా తెరకెక్కిస్తున్నాము" అని అన్నారు. హీరో నిఖిల్ విజయేంద్ర మాట్లాడుతూ "ఈ సినిమా కథ నా హృదయానికి దగ్గరగా ఉంది. ఇందులో కథానాయకుడు సమర్థ్ పాత్రలో నేను, స్వర పాత్రలో తేజు అశ్విని నటిస్తున్నారు" అని చెప్పారు.

విడిపోవడమే మా ఇద్దరికీ మంచిది

జీవీ ప్రకాశ్ కుమార్

తమిళ సంగీత దర్శకుడు, హీరో జీవీ ప్రకాశ్ కుమార్, గాయని సైంధవి దంపతులు తమ వైవాహిక బంధానికి ముగింపు పలికారు. విడాకులు తీసుకొన్నట్లు తెలిపారు. ఈ మేరకు వారిద్దరూ సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు. 'మేమిద్దరం ఎంతో ఆలోచించిన మీదటనే విడిపోవాలనే నిర్ణయం



తీసుకున్నాం. ఇది మా ఇద్దరికీ మంచిదని నమ్ముతున్నాం. ఇకపై ప్రశాంతంగా జీవితాన్ని కొనసాగిస్తాం. మా కెరీర్‌లో మరింత రాణించేందుకు ఈ మార్పు దోహదం చేస్తుందనుకుంటున్నాం. మా నిర్ణయాన్ని అందరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం' అని జీవీ, సైంధవి ప్రకటనలో పేర్కొన్నారు. వారిద్దరూ 2013లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి కూతురు అన్వీ ఉంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌కు జీవీ మేనల్లుడు అవుతాడు. 'అసురన్, సూరారైపోట్రు, రాజారాణి, ఒంగోలు గిత్త' తదితర చిత్రాలకు జీవీ సంగీతం అందించారు. హీరోగానూ పలు చిత్రాల్లో నటించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/WTdsiVZ లో చదవండి.

భారీ మెజార్టీతో గెలుస్తాం

- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల ధీమా
- పోలింగ్ కేంద్రాల వారీగా నాయకులతో సమీక్ష

భారీ మెజార్టీతో గెలుపొందుతామని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు ధీమా వ్యక్తంచేశారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్‌కేంద్రాల వారీగా కూటమికి పోలైన ఓట్లపై ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమీక్షించారు.



రాజాం: నాయకులతో మాట్లాడుతున్న కోండ్రు మురళీమోహన్

క్యాడర్ రుణం తీర్చుకోలేను: కోండ్రు

రాజాం: రాజాంలో క్యాంపు కార్యాలయంలో నాలుగు మండలాల నాయకులతో టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఓటింగ్ సరళిపై చర్చించారు. రాజాం మునిసిపాలిటీ, రేగిడి ఆమదాల వలస, వంగర, సంతకవిటి మండలాల్లో పోలింగ్ సరళిపై టీడీపీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ చంద్రబాబు తనపై ఎంతో నమ్మకం ఉంచి తొలి జాబితాలోనే టిక్కెట్ ఇచ్చారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అహోరాత్రులు శ్రమించినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబసభ్యుల్లా టీడీపీ కేడర్ పనిచేసిందని, వారికి ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేనని చెప్పారు.



లక్కవరపుకోటలోని నివాసంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న లలితకుమారి

ఓటింగ్ సరళిపై లలితకుమారి ఆరా..

శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారి నాయకులు, కార్యకర్తలతో ఓటింగ్ సరళిపై సమీక్షించారు. ఎన్నికల ప్రచారంలో నెలరోజులపాటు నిమగ్నమైన ఆమె మంగళవారం ఓ పక్క ఇంటికి వచ్చిననాయకులను పలకరిస్తూనే.. మరో పక్క మనమరాల మౌనిషనాయుడుతో ఆడుకున్నారు. ఇంటికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో గ్రామాల్లో పోలింగ్ శాతం గురించి ఆరాతీశారు. ఇంతలో కొత్తవలస మండలంలోని గొల్లపాలెంనకు చెందిన కార్యకర్త గంగాధర్‌పై వైసీపీ మూకలు దాడిచేశాయని తెలిసింది. ఈమేరకు ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఆయన్ను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లకు లలిత కుమారి కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ జెండా రెపరెపలాడడం ఖాయం: బేబీనాయన

బొబ్బిలి: బొబ్బిలి కోటపై టీడీపీ జెండా రెపరెపలాడడం ఖాయమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యరి ఆర్‌వీ ఎస్‌కేకే రంగరావు (బేబీనాయన) తెలిపారు. బొబ్బిలి కోటలో బేబీనాయన, ఆయన సోదరుడు మాజీమంత్రి సుజయ్ కృష్ణరంగారావును బొబ్బిలి నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాలకు చెందిన అభిమానులు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి విజయం ఖాయమైందన్నారు. సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల సరళి చూస్తుంటే కూటమి విజయానికి అత్యంత చేరువలో ఉన్నట్లు నిర్ధారణ అవుతోందన్నారు. కాగా బొబ్బిలి కోటలో కోలాహలం నెలకొనగా, ఎమ్మెల్యే శంబంగి క్యాంపు కార్యాలయం వెలవెలబోయింది.



బొబ్బిలి: బేబీనాయనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, కార్యకర్తలు

కార్యకర్తలతో అదితి మమేకం..

విజయనగరం రూరల్: విజయనగరంలో కార్యకర్తలు, నాయకులతో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి అదితి గజపతిరాజు మమేకమయ్యారు. పోలింగ్ సరళిపై మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా రంగీరీజు వీధిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. పలు ఘటనలకు సంబంధించిన బాధితులతో కూడా మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చినకార్యకర్తలతో మాట్లాడారు.సాయంత్రం విలేకరులతో మాట్లాడారు.టీడీపీకి మద్దతు ఇచ్చిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.



విజయనగరం రూరల్: పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై మాట్లాడుతున్న అదితి గజపతిరాజు

విజయం తథ్యం: నాగమాధవి..



పోలింగ్ సరళిపై సమీక్షిస్తున్న నాగమాధవి

నెల్లిమర్ల: విజయం తథ్యమని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలకు కట్టుబడి ఉంటానని నెల్లిమర్ల నియోజకవర్గం కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి స్పష్టం చేశారు. భోగాపురం మండలం లోని ముంజేరులో రోజంతా కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులతో గడిపారు. నాలుగు మండలాల్లోని పోలింగ్ సరళిపై కూటమి నాయకులతో సమీక్షించారు. లెండి కళాశాలలో భద్రపరిచిన ఈవీఎంల గదులను పరిశీలించి, రిటర్నింగ్ అధికారితో మాట్లాడారు.

సమస్యలపై దృష్టి సారిస్తా: కొండపల్లి..

గజపతినగరం: అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని గజపతినగరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గత 40 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి, చాలా సమస్యలు తెలుసుకున్నానని చెప్పారు. ఎన్నికల ఫలితాలు వచ్చేలోగా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధిపై అధ్యాయనం చేస్తానని చెప్పారు.

కార్యకర్తలతో కళా ముచ్చట్లు



నాయకులతో మాట్లాడుతున్న కళా వెంకటరావు

చీపురుపల్లి/గరివిడి: గరివిడిసమీపంలోని తన కార్యాలయంలో కూటమి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు మంగళవారం కార్యకర్తలతో గడిపారు. సోమవారం పోలింగ్ రోజున నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కలియ తిరిగి ఓటింగ్ సరళిని పరిశీలించిన కళా వెంకటరావు రాత్రికి రాజాంలోని తన నివాసానికి చేరుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం గరివిడి కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో సమావేశమై ఓటింగ్ తీరుపై ఆరా తీశారు. చీపురుపల్లి, గరివిడి పట్టణాల్లో ఓటింగ్ సరళిపై ఆయా నాయకులతో మాట్లాడారు. సాయంత్రం కూడా నాలుగు మండలాల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయనను కలిసిన వారిలో పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, రౌతు రమేష్, టి.కిరణ్ కుమార్‌రాజు, వెన్నె సన్యాసినాయుడు, పైల బలరాం, సురేష్, తాడ్డి సన్యాసినాయుడు, గవిడి నాగరాజు, రమణమూర్తి ఉన్నారు.

కార్యకర్తలతో బిజీబిజీ.. పోలింగ్ సరళిపై సమీక్ష

- పార్టీ శ్రేణులతో ముచ్చటించిన పార్వతీపురం జిల్లాలోని కూటమి అభ్యర్థులు

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: సుమారు రెండు నెలల ఎన్నికల ప్రచారంలో మునిగితేలిన అభ్యర్థులు మంగళవారం కూడా కార్యకర్తలు, నాయకులతో కలిసి బిజీగా గడిపారు. పోలింగ్ సరళి, మెజార్టీలపై సమీక్షించారు. జిల్లా కేంద్రంలో కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర ఇల్లు నాయకులు, కార్యకర్తలతో కిటకిటలాడింది. నియోజకవర్గంలో విజయచంద్ర విజయం తథ్యమంటూ ముందుగానే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సాలూరులోని ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి ఇల్లు కూటమి నాయకులు, కార్యకర్తలు రాకతో కిటకిటలాడింది. ముందుగానే ఆమెకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పోలింగ్ సరళి, మెజార్టీపై సమీక్షించారు. కురుపాంలో ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ జరిగిన తీరును సమీక్షించారు. జగదీశ్వరి విజయం తథ్యమని, మెజార్టీపై నాయకులు, కార్యకర్తలు కలిపి అంచనాలు వేసుకుంటున్నారు. పాలకొండలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలతో గడిపారు. జయకృష్ణకు అపూర్వ మెజార్టీ వస్తుందని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు.



సాలూరులో కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న సంధ్యారాణి



పార్వతీపురంలో కార్యకర్తలు, నాయకులతో విజయచంద్ర

ఉదయం సమీక్ష.. సాయంత్రం సమావేశాలు..

విజయనగరం రూరల్: విజయనగరం పార్లమెంట్ స్థానానికి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిగా బరిలో దిగిన కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం ఒకవైపు పోలింగ్ సరళిపై సమీక్షస్తూనే, మరోవైపు రెగ్యులర్ పనుల్లో నిమగ్నమయ్యారు. ఉదయమంతా ఎచ్చెర్లలో తన నివాసానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. సాయంత్రం విజయనగరంలో టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్‌గజపతి రాజుతో సమావేశమయ్యారు. విజయనగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో క్లబ్ ప్రతినిధులతో కొద్దిసేపు చర్చించారు. అనంతరం లాన్ టెన్నిస్ సాధన చేశారు. దాదాపు గంట సమయం అక్కడే ఉన్నారు. అంతకుముందు టీడీపీ కార్యాలయం నుంచి ఆయన తన గన్‌మెన్‌ను ఎక్కించుకుని బుల్లెట్‌పై ఆఫీసర్స్ క్లబ్‌కు చేరుకున్నారు. రాత్రి తిరిగి ఆయన విజయనగరం నుంచి ఎచ్చెర్లకు చేరుకున్నారు.



అశోక్‌గజపతిరాజుతో మాట్లాడుతున్న కలిశెట్టి అప్పలనాయుడు

అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

- కొత్తవలస-విజయనగరం రోడ్డులో కాలిబూడిదైన ద్విచక్రవాహనం



కాలిపోతున్న ద్విచక్రవాహనం

కొత్తవలస: కొత్తవలస పంచాయతీ పరిధిలోగల కొత్తవలస-విజయనగరం రోడ్డులోని గాయత్రీనగర్‌లో బుధవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంనుంచి అకస్మాత్తుగా మంటలుచెలరేగి కాలిబూడిదయ్యింది. స్థానికుల కథనం మేరకు... గాయత్రీనగర్‌లో నివాసముంటున్న ఐ.వెంకటరావు తన ద్విచక్రవాహనంపై మంచినీరు తీసుకురావడానికి గిడిజాల రోడ్డుకు వెళ్లాడు. నీటిని పట్టుకుని తిరిగివస్తున్న సమయంలో ద్విచక్రవాహనం నుంచి చిన్నస్పార్క్ వస్తున్నట్లు గుర్తించాడు. దీంతో ద్విచక్రవాహనం పక్కకు తీసి నిలిపివేయగా, ఒక్కసారిగా మంటలు చెలరేగి ద్విచక్రవాహనం పూర్తిగా కాలిబూడిదయ్యింది. ఈ విషయంపై స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారంఇచ్చినా సిబ్బంది వచ్చేసరికి ద్విచక్రవాహనంకాలిపోయింది. ఆ సమయంలో ద్విచక్రవాహనంలో కొంచెం పెట్రోల్ మాత్రమే ఉందని, ఎక్కువ పెట్రోల్ ఉంటే పేలిపోయి ఉండేదని యజమాని తెలిపాడు.

నగదు తరలింపుపై ఆంక్షల సడలింపు

- ఎన్నికలు ముగియడంతో ఊపిరి పీల్చుకున్న వ్యాపారులు

రాజాం రూరల్: జిల్లాలోని వ్యాపారులు మంగళవారం ఊపిరిపీల్చుకున్నారు. తిరిగి యథావిధిగా తమ వ్యాపారాల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. నిత్యంనగదులావాదేవీలతో కలకలలాడే వ్యాపారవర్తక కేంద్రాల నిర్వాహణకులు సాధారణ ఎన్నికలకోడ్ పుణ్యమాని నెలరోజులుగా ఇబ్బందిపడ్డారు. సోమవారం ఎన్నికల పోలింగ్ పూర్తికావడంతో నగదు తీసుకువెళ్లడంపై ఆంక్షలను అధికారులుసడలించారు. ఎన్నికలసమయంలో నగదు తరలింపునకు ఎన్నికల కమిషన్ ఆంక్షలువిధించింది. రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్తే సరైన పత్రాలు చూపాల్సివచ్చేది.అత్యవసర పరిస్థితుల్లో కూడా మినహాయింపు లేకపోవడం అన్నివర్గాల ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఇటీవల వివాహాల సమయంలో నిర్వాహకులు బంగారం,వెండిఆభరణాలు, ఫర్నీచర్ కొనుగోలు చేసేందుకు తీవ్రఅసవ్థలుపడ్డారు. హోల్‌సేల్ వ్యాపారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. నిత్యం కోట్లాది రూపాయలతో వ్యాపారాలు చేసేవారు నగదు తీసుకెళ్లే ప్రయత్నం వాయిదావేసుకున్నారు. ఎన్నికలకోడ్ నేపథ్యంలో అధికారులు నగదును సీజ్‌చేయడమే కాకుండా పోలీసు కేసులు నమోదుచేస్తుండడంతో సాధారణప్రజలు కూడా తీవ్ర అవస్థలకు గురయ్యారు. చిన్నపాటివ్యాపారం మొదలుకొని హోల్‌సేల్ వ్యాపారుల వరకూ నగదుతోనే వ్యాపారం జరుగుతుంది.రాజాం ప్రాంతంలో నిత్యం లక్షలాది రూపాయలు చేతులు మారుతుంటాయి. ప్రతిఆదివారం విజయనగరం మార్కెట్‌లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగే పరిస్థితికి కొంతమేర కళ్లెం పడింది. బ్యాంకు లావాదేవీలపై కూడా నిఘాపెట్టడంతో కొంతకాలంగా వ్యాపార లావాదేవీలు అరువు మీద కొనసాగాయి. కొంతమంది ఆన్‌లైన్‌లో నగదుబదిలీకి ప్రాధాన్యతఇచ్చారు.దీంతోవ్యాపారలావాదేవీలు కొంతమేర స్తంభించాయి.సోమవారం వరకూ బంగారు,వస్త్రదుకాణాలు కూడా వెలవెలపోయాయి. మంగళవారం నుంచి వ్యాపారులు ధైర్యంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

ఎన్‌డీఏ కూటమికే విజయావకాశాలు

- కూటమి నాయకులు కలిశెట్టి, అదితి

విజయనగరం రూరల్: పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని కూటమి విజయనగరం పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, అదితి గజపతిరాజు తెలిపారు. మంగళవారం విజయనగరంలో జనసేన, బీజేపీ నాయకులు పాలవలస యశస్వి, రెడ్డి పావనీతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, ఆ ఓటు హక్కుని గతం కంటే ఎక్కువ మంది ఈ సారి వినియోగించుకోవడం హర్షనీయమన్నారు. కొత్తగా ఓటు వచ్చిన వారు ఎక్కువ మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతుంటాయని, ఈక్రమంలో ఓటర్లు ఆలోచించి తమకు సేవ చేసేవారిని ఎన్నుకుంటారని తెలిపారు. పాలవలస యశస్వి, రెడ్డి పావనీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలు ఏర్పడడం ఖాయమన్నారు.ప్రజలకు ఇచ్చినల హామీలు అమలుకు కృషి చేస్తామన్నారు.

రంగీరీజు వీధి సంఘటన దారుణం

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఒక భాగమని,ప్రత్యర్థిపై దాడులు చేయడం సరైన పద్ధతికాదని విజయనగరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి అదితి గజపతిరాజు పేర్కొన్నారు. పోలింగ్ పురస్కరించుకుని మధ్యాహ్నం రంగీరీజు వీధిలో టీడీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడడం వైసీపీ నేతలకు తగదన్నారు. ప్రశాంతమైన విజయనగరంలో ఇటువంటి సంస్కృతి చోటు చేసుకోవడం దారుణమని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కూటమి అండగా ఉంటుందని తెలిపారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న కూటమి నాయకులు

పరదేశమ్మకు చల్లదనం పూజలు

జామి:మండలంలోని చింతాడలోగల పరదేశమ్మతల్లికి గ్రామస్థులు మంగళవారం చల్లదనం పూజలుచేశారు. అమ్మవారు పంటలు బాగా పండేలా, పశువులు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని, గ్రామం సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి మేళతాళాలతో వెళ్లి పూజలు చేశారు.



పరదేశమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్థులు

సంగీత సాధనతో మేథస్సు

విజయనగరం రూరల్: మనిషి మేథస్సును పెంపొందించుకోవడానికి సంగీతం సాధనంగా ఉపయోగపడుతుందని మృదంగవిద్వాంసుడు డాక్టరు మండపాక రవి తెలిపారు.మంగళవారం రోటరీక్లబ్ విజయనగరం ఆధ్వర్యంలో రోటరీక్లబ్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంగీత సాధన ఎంతో మంచిదన్నారు. మేథస్సుతో పాటు, మనిషి ఆలోచన విధానం బాగా మారుతుందన్నారు. మానసిక రుగ్మతలు తగ్గే అవకాశం ఉందన్నారు. అనంతరం మండపాక రవిని రోటరీ క్లబ్ విజయనగరం ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ఆ క్లబ్ ప్రతినిధులు ఐ.కృష్ణశాంతి, నీతా విజ్వాణి, ఊసిరికల చంద్రశేఖర్, సభ్యులు సుధాకర్, రోటేరియన్లు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో సమస్యలు పరిష్కారం

సీనియర్ సివిల్ న్యాయాధికారి ఆనంద్ శ్రీనివాస్



న్యాయవాదులకు సూచనలిస్తున్న ఆనంద్ శ్రీనివాస్

రాజాం రూరల్: సివిల్ కేసులు, భార్యాభర్తల వివాదాలలో నెలకొన్న సమస్యలకు మధ్యవర్తిత్వంతో సులభంగా పరిష్కరించవచ్చని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షుడు, సీనియర్ సివిల్ న్యాయాధికారి వివేక్ ఆనంద్ శ్రీనివాస్ స్పష్టంచేశారు. మంగళవారం రాజాంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో ఆయన సమావేశమయ్యారు.ఈసందర్భంగా మధ్యవర్తిత్వం ఆవశ్యకతను వివరించారు.శిక్షణపొంది నియమించిన మధ్యవర్తుల ద్వారా మధ్యవర్తిత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు.వివాదాల్లో ఉన్న ఇరుపార్టీలతో మధ్యవర్తిత్వం ద్వారావారి సమస్యలు పరిష్కరించవచ్చనని చెప్పారు. స్నేహపూర్వక వాతావరణంలో రాజీచేయాల్సిన బాధ్యత మధ్యవర్తులపై ఉందని తెలిపారు. మధ్యవర్తిత్వం విఫలమైన కేసులను కోర్టులో విచారణ చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ సాయితేజ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



జామిలో నేలకొరిగిన అరటి తోట



జామి-జట్టేడివలస రోడ్డులో చెట్టు కూలడంతో స్తంభించిన ట్రాఫిక్

ఈదురుగాలుల బీభత్సం

- నేలకొరిగిన అరటితోటలు
- 100 ఎకరాల్లో పంటలకు నష్టం
- విద్యుత్‌సరఫరాకు అంతరాయం
- నిలిచిన రాకపోకలు

జామి:మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. పలుచోట్ల రోడ్లకు అడ్డంగా చెట్లు కూలిపోయాయి. మండలంలో సుమారు 100ఎకరాల్లో పంటలుదెబ్బతిన్నాయి. జామి-జట్టేడివలస రహదారిలో చెట్టుపడి పోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మంగళవారం ఈమార్గంలో రాకపోకలు సాగించేవారు అవస్థలకు గురయ్యారు. లైన్లపై చెట్ల కొమ్మలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో వినియోగదారులు ఇక్కట్లుపడ్డారు. జామి తదితర గ్రామాల్లో అరటితోటలు నేలకొరిగాయి. గెలలు చేతి కొచ్చే సమయంలో చెట్లు పడిపోవడంతో రైతులు ఆందోళన చెం దుతున్నారు. అరటి పంటపాడవడంతో తమను ఆదుకోవాలని రైతులు కొత్తలి రామ్మూర్తి తది తరులు కోరారు. తక్షణమే నష్టం అధికారులు అంచనా వేసి పరిహారం ఇప్పించాలని డిమాండ్‌చేశారు. పలుచోట్ల రోడ్లపై చెట్లుపడిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

విద్యుత్ కోతలతో ఇక్కట్లు

- భామిని మండలంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పది రోజుల వరకు సమస్య ఉంటుందంటున్న అధికారులు




భామినిలో సబ్‌స్టేషన్, బురుజోలలో చెట్టు కింద ఉన్న గ్రామస్థులు

భామిని: మండలంలో గత మూడు రోజులు విద్యుత్ సమస్యలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ సాయంత్రం సమయంలో వాతావరణం మారడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. గంటల తరబడి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండడంతో ఇంట్లో వేడి, బయటకు వస్తే వడగాల్పులతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మంగళవారం ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిచిపోగా, సాయంత్రం మూడు నుంచి నాలుగున్నర వరకు విద్యుత్ రావడం, పోవడం వల్ల అవస్థలు పడ్డారు. బురుజోల గ్రామంలో ప్రజలు మధ్యాహ్నం సమయంలో సమీపంలో ఉన్న తోటకు వెళ్లి సేద తీరుతున్నారు.

అధిక లోడు వల్లే..

విద్యుత్ సరఫరా అంతరాయంపై ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా పాతపట్నంలో 33/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మొరాయించడంతో సీతంపేట నుంచి నివగాం అదనపు సబ్‌స్టేషన్‌కు వచ్చే విద్యుత్ సరఫరాలో లోడు అధికమై భామిని ప్రాంతానికి ఇబ్బంది వస్తుందని చెప్పారు. మరో పది రోజుల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అధిక లోడు వల్ల సరఫరాకు ఇబ్బంది కలుగుతుందన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



కారు ప్రమాదంపై ఆరా తీస్తున్న డీఎస్పీ కృష్ణారావు

పాలకొండ: మండలంలోని రాజుపేట గ్రామం వద్ద మంగళవారం ఓ కారు టైరు పంక్చర్ అయి రహదారి పక్కన డొంకల్లోకి దూసుకెళ్లింది. వివరాలు ఇలా ఉన్నాయి. సీతంపేట, పాలకొండ తహసీల్దార్లు మహేశ్వరరావు, వరహాలు ఎన్నికల విధులు ముగించుకుని మంగళవారం కారులో పార్వతీపురం నుంచి పాలకొండ వస్తున్నారు. రాజుపేట గ్రామ సమీపంలోకి వచ్చేసరికి ప్రమాదవశాత్తు కారు టైరు పంక్చర్ అయ్యింది. దీంతో కారులో రోడ్డు పక్కనున్న డొంకల్లోకి దూసుకెళ్లి ఆగింది. ఈ ప్రమాదంలో తహసీల్దార్‌లకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పాలకొండ డీఎస్పీ జీవీ కృష్ణారావు, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నారు. కారులో చిక్కుకున్న తహసీల్దార్లను సాయంతో బయటకు తీశారు. గాయాలపాలైన తహసీల్దార్లను పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్‌ను పార్వతీపురానికి తరలించి తిరిగి వస్తుండగా, ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెప్పారు.

చిన్నశిర్లాం హత్యకేసులో నిందితులను పట్టుకుంటాం

రేగిడి: చిన్నశిర్లాం హత్యకేసుపై ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించామని రాజాం సీఐ శ్రీనివాసరావు తెలిపారు. చిన్నశిర్లాంలో ఈనెల 11 అర్ధరాత్రి ఉత్తరావల్లి సంగాం ఇంటివద్ద నిద్రిస్తున్న సమయంలో దుండగులు కత్తితో పీకకోసి హత్య చేసిన విషయం విదితమే. కాగా ఎన్నికల పోలింగ్ వల్ల ఒకటిరెండు రోజులు ఆ పనిలో ఉండడంతో ఈ కేసుపై దృష్టి సారించలేదని సీఐ తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో ఈ కేసుపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని, దోషులు ఎంతటివారైన ఉపేక్షించబోమని చెప్పారు.

ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఇంటర్మీడియట్‌లో చేరేందుకు వీలుగా ఈ ఏడాది ఏప్రిల్ 25న ప్రభుత్వం ప్రవేశ పరీక్షను నిర్వహించింది. ఈ ప్రవేశ పరీక్షలో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పూసపాటిరేగ మండలం తులసిదిబ్బ గ్రామానికి చెందిన కె.హారిక రాష్ట్ర స్థాయిలో 22వ ర్యాంకు సాధించగా, అదే మండలంలోని కుమిలి గ్రామానికి డి.వేదశ్రీ 426వ ర్యాంక్ సాధించింది. అలాగే విజయనగరం దాసన్నపేటకు చెందిన పి.ప్రణీత 557 ర్యాంక్ సాధించింది.

రాజాంలో బురద నీటితో కష్టాలు



కొళాయి నుంచి బురదనీరు వస్తున్న దృశ్యం

రాజాం: రాజాం పురపాలక సంఘం పరిధిలో ఐదురోజులుగా కొళాయిల ద్వారా బురదనీరు సరఫరా అవుతుండడంతో పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు. కొళాయిలు ద్వారా స్వచ్ఛమైన తాగునీరు వస్తుందని ఆశపడ్డామని, తాగునీరు మడ్డిలా ఉండడంతో కాలువల్లో నీటిని పారబోస్తున్నామని, కనీసం బట్టలు ఉతకడానికి గానీ వంటసామగ్రి తోమడానికి గానీ వినియోగించడం లేదని మహిళలు వాపోతున్నారు. కాగా, పంపింగ్ పనులు చేపట్టడతో పైపుల్లో ఉన్న మట్టి కూడా తాగునీటితో కలిసి ట్యాంకులకు సరఫరా కావడంతో ఇబ్బందులు తలెత్తాయని ఏఈ వెంకటయ్య తెలిపారు. పట్టణ పరిధిలో ఉన్న ట్యాంకులు మొత్తం శుభ్రం చేశామని, కొద్దిరోజుల్లో మంచినీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'కూటమి అభ్యర్థులకు ఆదరణ పెరిగింది'

గరుగుబిల్లి: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఆదరణ పెరిగిందని టీడీపీ మండల అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రతినిధి మరడాన తవిటినాయుడు అన్నారు. మంగళవారం ఉల్లిభద్ర సముదాయంలో వీరు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో 38,812 మందికి గాను 29,140 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా జగదీశ్వరి, ఎంపీగా కొత్తపల్లి గీత విజయం తథ్యమన్నారు. ఈ సమావేశంలో సంతోషపురం సర్పంచ్ అంబటి తవిటినాయుడు, రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్‌కుమార్, మరడాన నారాయణస్వామి ఉన్నారు.

జన సైనికులకు కృతజ్ఞతలు

గుమ్మలక్ష్మీపురం: కురుపాం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన జన సైనికులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నట్టు జనసేన పార్టీ కురుపాం ఇన్‌చార్జి కద్రక మల్లేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కురుపాం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపు తథ్యమన్నారు. ఈ గెలుపులో జనసేనకుని పాత్ర మరువలేనిదన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

రాజాం రూరల్: రాజాంలోని వికాసతరంగిణి కార్యాలయంలో నెల రోజులుగా నిర్వహించిన ప్రజ్ఞ వేసవి శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయని ఆ సంస్థ నిర్వాహకుడు టీటీవీ రమణమూర్తి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు మన రుషులు, పంచతంత్ర కథలు, నీతిపద్యాలు, శ్లోకాలు, రామాయణంలో బాలకాండ, యోగాసనాలకు సంబంధించి అవగాహన కల్పించామని చెప్పారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై మంగళవారం క్విజ్ నిర్వహించి, విజేతలకు పట్టణానికి చెందిన డాక్టర్ బొమ్మిడాల కృష్ణారావు బహుమతులు అందజేశారు. మురపాక గణేష్, గడే అప్పలనాయుడు, శ్రీలక్ష్మి, నీలకంఠం, పైడిరాజు పాల్గొన్నారు.

జూలై 29 నుంచి ప్రత్యేక లోక్‌అదాలత్

బొబ్బిలి: బొబ్బిలి కోర్టు సముదాయంలో జూలై 29 నుంచి ఆగస్టు ఎనిమిదో తేదీ వరకు ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహిస్తామని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, స్థానిక సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో అన్ని సివిల్, రాజీకాదగ్గ క్రిమినల్ కేసులు, ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, సర్వీసు తగాదాలు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ శాఖలు, అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు చర్చించుకుని కేసులను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

శాంతిరథం వితరణ

పాలకొండ: నగర పంచాయతీకి చెందిన వార్డు కౌన్సిలర్ తుమ్మగుంట అనూష శంకరరావు కుమారుడు డా.గోపీనాథ్ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని సత్యసాయి మందిరానికి రూ.4 లక్షలు విలువైన శ్రీసత్య శాంతిరథాన్ని బహూకరించారు. ఈ రథాన్ని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ప్రారంభించారు. నగర పంచాయతీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అడుగడుగునా గోతులు

- వర్షం పడితే రహదారిపైనే నీరు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- నిధులు మంజూరైనా వెనక్కి వెళ్లిన వైనం
- ఇదీ వీరఘట్టం మండలంలోని రోడ్ల పరిస్థితి



వీరఘట్టం- కొట్టుగుమ్మడ రహదారిపై నీరుచేరిన దృశ్యం



రాళ్లుతేలిన విక్రంపురం-కంబర రహదారి

వీరఘట్టం: ఆ మండలంలో ఏ రోడ్డు చూసినా గుంతలతో దర్శనమిస్తుంది. మరమ్మతులకు నిధులు మంజూరైనా ప్రభుత్వ అలసత్వం కారణంగా వెనక్కి వెళ్లాయి. దీంతో ఆ రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఇదీ వీరఘట్టం మండలంలోని రహదారుల పరిస్థితి. మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారులు గోతులమయంగా తయారయ్యాయి. గత ఐదు సంవత్సరాల నుంచి ఒక్క రహదారి కూడా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వీరఘట్టం నుంచి కొట్టుగుమ్మడకు వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. ఏమాత్రం వర్షం పడినా రోడ్డుపైన నీరు నిలబడి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విక్రం పురం, కంబర గ్రామాల మధ్య ఉన్న రహదారి కి నిధులు మంజూరైనా తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అలసత్వం కారణంగా నిధులు వెనక్కి మళ్లాయి. దీంతో రహదారి రాళ్లు తేలి ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. త్వరలో వచ్చే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటై గ్రామీణ రహదారులకు మహర్దశ వస్తుందని పలువురు ఆశిస్తున్నారు.

యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

- తరలిపోతున్న గ్రావెల్, మట్టి
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

భోగాపురం: మండలంలోని కొండ ప్రాంతాలు, చెరువుల్లో అక్రమ తవ్వకాలు చేపట్టి, గ్రావెల్, మట్టిని తరలించుకుపోతున్నారు. అధికారులు చూసీ చూడ నట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బసవపాలేం సమీప ప్రాంతంలో సుమారు రెండెకరాల పరిధిలో గ్రావెల్ తవ్వకాలు చేపట్టి, అక్రమంగా తరలించుకుపోతున్నారు. పచ్చగా ఉండాల్సిన ఈ ప్రాంతం ఎర్రగా దర్శనమిస్తోంది. అలాగే సవరవల్లి పంచాయతీ కవులవాడ వెళ్లే రహదారిలో కోళ్లపారం సమీప ఎర్ర చెరువులో అక్రమార్కులు మట్టిని తరలించుకుపోతున్నారు. అయితే ఇదంతా అప్పుడప్పుడు పగటి సమయంలో జరుగుతున్నా రాత్రి సమయాల్లో యథేచ్ఛగా జరుగుతుంది. కొండ ప్రాంతంలో గ్రావెల్, చెరువుల్లో మట్టి తరలించుకు పోతున్నా అధికార యంత్రాంగం కనీసం అటువైపుగా దృష్టి సారించడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

దీనిపై తహసీల్దార్ పి.శ్యామ్‌ప్రసాద్‌ను వివరణ కోరగా సంబంధిత ప్రాంతాలకు పరిశీలన నిమిత్తం వీఆర్వోను పంపించి, తగు చర్యలు తీసుకునేలా చూస్తానని తెలిపారు.

బసవపాలెం సమీంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టిన దృశ్యం



వాటర్‌ప్లాంట్లలో నిబంధనలేవీ?

- నాణ్యతా ప్రమాణాలు పాటించని యజమానులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

రాజాం రూరల్: జిల్లాలో వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా ఏర్పాటవుతున్నాయి. వీటిలో కొన్ని నాణ్యతతో కూడిన నీటి తయారీకి ప్రాధాన్యతనిస్తే.. అధిక శాతం ప్లాంట్లు నాణ్యతకు తిలోదకాలిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సంబంధిత యజమానులు నిబంధనలు పాటించడంలేదు. మార్కెట్లో పేరున్న లీటర్ వాటర్ బాటిల్ రూ.20కి అమ్ముడవుతుంటే నీటి ప్లాంట్లలో 20 లీటర్ల కేన్ రూ.20, కూలింగ్ వాటర్ కేన్ రూ.40కి లభ్యమవుతోంది. గృహస్తులతో పాటు వర్తక, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవర్గాలు ఈ నీటినే కొనుగోలు చేస్తున్నాయి. తాము తాగుతున్న నీరు మంచిదేనా.. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తయారైందో లేదో తెలుసుకునే శక్తి ఏ ఒక్కరికీ లేకపోవడంతో నీటి అమ్మకందారులు ఇచ్చిందే మంచినీరుగా భావించి తాగుతూ రోగాలబారిన పడుతున్నారు.

నిబంధనలివీ..

మంచినీటి ప్లాంటు ఏర్పాటు చేయాలంటే ముందుగా ఆహార కల్తీ నిరోధక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, సేల్స్‌టేక్స్, జిల్లా పరిశ్రమలశాఖ, ఐఎస్ఐ, పంచాయతీ, నగర పంచాయతీ, మున్సిపాలిటీ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ ఇవేవీ పట్టకుండా సందుల్లో గొందుల్లో చిన్న చిన్న ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటి వ్యాపారంతో లక్షల్లో ఆర్జిస్తున్నారు. జిల్లాలో 100కి పైగా నీటి తయారీ ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో అన్ని శాఖల అనుమతులతో నిర్వహణ సాగిస్తున్నవి 30కి మించిలేవు.

ఇదో మతలబు

నీటి ప్యాకెట్లు, వాటర్ కేన్లు మీద తయారు తేదీ, బ్యాచ్ నెంబర్, బెస్ట్ బిఫోర్ వంటి వేవీ కనిపించవు. ప్రధానంగా వాటర్ కేన్లలో నేరుగా 20 లీటర్లు నీరుపోసి సరఫరా చేస్తున్నారు. వాటర్ కేన్లు సైతం అసహ్యకరంగా ఉంటున్నాయి. వీటి పరిశుభ్రత కూడా అంతంత మాత్రమే. వాటర్‌ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తున్నారా లేదా.. ప్లాంట్లకు అన్ని శాఖల నుంచి అనుమతులు ఉన్నాయా లేదా.. నీటి తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా.. వంటి అంశాలను పరిశీలించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఆ నీటితో ముప్పే

దాహం వేస్తుందని ఎవరైనా వాటర్ ప్యాకెట్ కొనితెచ్చి తాగితే ఇక అంతే.. ప్యాకెట్‌లో నీరు నోటిలో పోయగానే ప్లాస్టిక్ వాసన గుప్పుమంటోంది. నిర్ణీత గడువు ఉన్నా కొంతమంది షాపుల యజమానులు నీటిప్యాకెట్ల బస్తాలను ఎండలో వదిలేయడంతో ఎండవేడిమికి ప్లాస్టిక్ కవర్ కరిగి నీటిలో కలుస్తుంది. ఇలాంటి నీటిని తాగడం వల్ల రోగాలబారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా చిన్నారులు ఇలాంటి నీటిని తాగిన కొద్దిసేపటికే వాంతులయ్యే అవకాశాలెక్కువని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.



వాటర్ క్యాన్లను సరఫరా చేస్తున్న దృశ్యం

కోట్లలో వ్యాపారం

జిల్లాలో నీటి వ్యాపారం కోట్లలో సాగుతోంది. సాధారణ రోజుల్లో పోలిస్తే వేసవికాలంలో రెట్టింపు వ్యాపారం జరుగుతోంది. 20 లీటర్ల కేన్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి గతంలో ఎగువ మధ్య తరగతి వర్గీయులు మాత్రమే వాడే ఈ నీటిని ప్రస్తుతం దిగువ, మధ్య తరగతి వర్గీయులతో పాటు చిన్నచిన్న పట్టణాల్లోని ప్రతి షాపులో కూడా ఈ తరహా నీటి కేన్లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా నెలకు జిల్లాలో హీనపక్షంగా రూ.25 కోట్ల మేర వ్యాపారం జరుగుతున్నట్లు ఓ అంచనా.

నాణ్యతలేని నీటితో దగ్గు, గొంతు నొప్పి

నాణ్యతలేని నీటిని తాగడం వల్ల గొంతునొప్పి, జలుబు, దగ్గు, టాన్సిల్స్ తదితర వ్యాధులు సోకుతాయి. నీటి తయారీదారులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నీటిని తయారుచేయకపోతే ప్రజలు ఇలాంటి రోగాలబారిన పడతారు. సాధారణ నీటిని వేడిచేసి చల్లార్చి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు. వీలుకాని సమయాల్లో ప్యాకెట్లకు బదులు బ్రాండెడ్ కంపెనీల నీటిని తీసుకుంటే మంచిది.

- డా.పీఎల్ఎన్ రాజు, ఈఎన్‌టీ స్పెషలిస్ట్, రాజాం

క్లుప్తంగా..

దాడి ఘటనపై కేసు

గజపతినగరం: కొత్తశ్రీరంగ రాజపురంలో సోమవారం పోలింగ్ నిర్వహణలో ఉన్న ప్రిసైడింగ్ ఈఫీసర్ రాంబాబుపై ఏజెంట్లతో పాటు ఇతరులు వచ్చి దాడి చేసినట్టు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ యు.మహేష్ మంగళవారం తెలిపారు. సోమవారం విధి నిర్వహణలో ఉన్న తనపై గ్రామానికి చెందిన కొంతమంది భౌతికంగా దాడి చేసి, విధి నిర్వహణకు అడ్డంకులు సృష్టించారని వారిపై చర్యలు తీసుకోవాలని పీవో రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కొట్లాట ఘటనలో ఇరు వర్గాలపై..

వీరఘట్టం: తెట్టంగి గ్రామంలో సోమవారం వైసీపీ, జనసేన కార్యకర్తల మధ్య కొట్లాట జరిగింది. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఒక్కొక్క వర్గం నుంచి ఏడుగురు చొప్పున మొత్తం 14 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులకు సాయం

బలిజిపేట: రోడ్డు ప్రమాద బాధితులకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర మంగళవారం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పెద్దపెంకి గ్రామానికి చెందిన యాదవ కులస్తులు గత నెల 25న వంగర మండలంలో పెళ్లి వేడుకలకు వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, కొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ మేరకు విజయచంద్ర వారి రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు, పార్టీ నాయకులు ఉన్నారు.

రంగనాథంకు అభినందన

రాజాం: రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథంకు రెడ్‌క్రాస్, రాజాం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంగళవారం అభినందించాయి. హైదరాబాద్‌లో ఇటీవల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా చెన్నమనేని రంగనాయకమ్మ విశిష్ట అద్వైత సాహిత్య పురస్కారాన్ని రంగనాథం అందుకున్నారు. రంగనాథాన్ని రాజాం రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, రాజాం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ అభినందించారు. విశ్రాంత హెచ్ఎం గార సీతారత్నం పాల్గొన్నారు.

అసంపూర్తిగా అదనపు తరగతి గదులు

- రెండేళ్లగా కొనసాగుతున్న నిర్మాణ పనులు
- చాలీచాలని గదుల్లో విద్యార్థుల అవస్థలు
- ఇదీ గరికవలస జడ్పీ ఉన్నత పాఠశాల దుస్థితి

గుర్ల: నాడు-నేడు పథకంలో భాగంగా గరికవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు రెండేళ్లగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఈ పాఠశాలలో సుమారు 280మంది విద్యార్థులు ఉన్నారు. వీరు తరగతి గదుల కొరత కారణంగా ఎప్పటి నుంచో అవస్థలు పడుతున్నారు. ఈక్రమంలో అదనపు తరగతుల నిర్మాణానికి 2022 సంవత్సరంలో నాడు-నేడు పథకం కింద రూ.47లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు భవన నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి ఈ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. కనీసం ముందుకు సాగలేదు. పాఠశాల అభివృద్ధి పనులపై అధికారులు కనీసం పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వచ్చేనెల 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం నాటికి ఈ భవన నిర్మాణ పనులు పూర్తిచేసి, ప్రారంభిస్తే బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులపై ఎంఈవో భానుప్రకాష్‌ను వివరణ కోరగా వచ్చే ఏడాది నాటికి భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పారు.



అసంపూర్తిగా నిలిచిన అదనపు తరగతిగదుల నిర్మాణాలు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- చేతికి అందేలా ఉన్నా పట్టించుకోని అధికారులు



రామవరంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

గంట్యాడ: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కొర్లాం గ్రామం వద్ద ఓ పొలంలో విద్యుత్ తీగలు చాలా కిందకు వేలాడుతున్నాయి. అక్కడ వ్యవసాయ పనులు చేసేందుకు సంబంధిత రైతులు భయపడుతున్నారు. పశువుల కాపరులు కూడా భయాందోళన చెందుతున్నారు. అలాగే రామవరం గ్రామంలోని ఓ విద్యుత్ స్తంభం విరిగి ఉండటంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయపడుతున్నారు. గ్రామం మధ్యలో ఉన్న ఈ స్తంభం ప్రమాదపుటంచులో ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే వీటిని సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



కొర్లాం గ్రామం వద్ద కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు